# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ నవంబర్ 29 శుక్రవారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 120

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు

2లో..



2లో..

## ఈనెల 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట'

డిసెంబర్ 07 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ

## మేనిఫెస్టోలో ప్రగల్భాలు పలికి.. అమలుల్లో మాత్రం శూన్యం



2లో..

సక్కగా నడిచే సూళ్లన్నీ రేవంత్ పాలనలో అయోమయం

విద్యార్థులకు పురుగులన్నం పెడుతున్న కాంగ్రెస్ సర్కార్ : హరీశ్‌రావు

# ఫుడ్‌పాయిజన్‌పై టాస్క్‌ఫోర్స్



**ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలను తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు**

హైదరాబాద్:రాష్ట్రంలోని గురుకులాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించింది. బీఆర్ఎస్ పోరాటానికి తలొగ్గిన రేవంత్ సర్కార్.. ఫుడ్ పాయిజన్ కేసులకు సంబంధించి కారణాలను తేల్చేందుకు టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. టాస్క్‌ఫోర్స్ కమిటీలో ఫుడ్ సేఫ్టీ కమిషనర్, అదనపు డైరెక్టర్, జిల్లా స్థాయి అధికారి ఉండనున్నారు. వీళ్లు గురుకులాలు, హాస్టళ్లు, అంగన్‌వాడీలు, ఆస్పత్రుల్లోని ఆహార భద్రతను పర్యవేక్షించనున్నారు. ఫుడ్ పాయిజన్ జరిగినప్పుడు కారణాలు తేల్చి, బాధ్యులను గుర్తించనున్నారు. టాస్క్‌ఫోర్స్‌తో పాటు రాష్ట్రంలోని గురుకులాల్లో ఫుడ్ సేఫ్టీ కమిటీలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీలో హెడ్ మాస్టర్, ఇద్దరు పాఠశాల సిబ్బంది ఉండనున్నారు. ఈ కమిటీ వంట చేసే ముందు కిచెన్‌ను పరిశీలించి పరిశుభ్రతను నిర్ధారించాల్సి ఉంటుంది. అలాగే ఫుడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు భోజనం రుచి చూసిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలి. ఈ మేరకు ఫేడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, గురుకులాల్లో పరిస్థితిని అధ్యయనం చేసేందుకు ఈ నెల 30 నుంచి వచ్చే నెల 7వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు,

మోడల్ స్కూల్స్

, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పార్టీ సీనియర్ నాయకులు మహిళ నేతలు సందర్శించనున్నారు. అలాగే గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరపున అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేశారు.



**ఫుల్ మెజారిటీ వచ్చినా ఎందుకు సీఎంను ఎంపిక చేయడం లేదు**

2లో



## ఇకపై 100 మార్కులకు ఎగ్జామ్స్

హైదరాబాద్: రాష్ట్రంలోని పదో తరగతి మార్కుల విధానంలో మార్పులు జరిగాయి. ఇకపై పదో తరగతి పరీక్షలను 100 మార్కులకే నిర్వహించనున్నారు. ప్రస్తుతం పదో తరగతిలో 20 ఇంటర్నల్ మార్కులు, 80 మార్కులకు ఫైనల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానం అమల్లోకి వస్తుందని విద్యాశాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది.

- ఇంటర్నల్ మార్కుల విధానం పూర్తిగా రద్దు
- తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు అలర్ట్
- మార్కుల విధానంలో భారీ మార్పులు
- 2024-25 విద్యా సంవత్సరం నుంచే అమలు
- ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ విద్యాశాఖ

# రైతు భరోసాకు ఎగనామం



- రుణమాఫీ పేరుతో పంగనామాలు
- పంటల కొనుగోళ్లకు శఠగోపం
- ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగవేత
- దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించన ప్రభుత్వం
- రామన్నపేటను రావణకాష్టం చేసింది
- లగచర్ల రైతులను జైలుపాలు చేసింది
- రైతులకు కాంగ్రెస్ ఏమీ చేసిందని రైతు పండుగ?
- అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా?
- కాంగ్రెస్ రైతు పండుగపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్:** రైతులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చెయ్యలేదని బీఆర్ఎస్ లబోదిబోమంటుంటే.. కాంగ్రెస్ మాత్రం రైతు పండుగను 3 రోజులు చేసేందుకు భారీ ప్లాన్ వేసింది. లక్షల మంది రైతుల్ని మహబూబ్‌నగర్ జిల్లాకి తరలించబోతోంది. ఇదే బీఆర్ఎస్‌కి నచ్చట్లేదు. రైతులకు కాంగ్రెస్ సర్కార్ ఏమీ చెయ్యకపోగా, రైతు పండుగ చెయ్యడమేంటని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి అంశాలపై తరచూ Xలో ట్వీట్లు పెట్టే కేటీఆర్.. తాజాగా మరోసారి అదే చేశారు. ఓ భారీ ట్వీట్ పెట్టారు.. అందులో.. "సిగ్గు లేదా జీడిగింజా అంటే – నల్లగున్నా నాకేం సిగ్గు అన్నదంట! రైతు భరోసాకు ఎగనామం పెట్టి, రుణమాఫీ పేరుతో పంగనామాలు పెట్టి, పంటల కొనుగోళ్లకు శఠగోపం పెట్టి, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టి, దిలావర్‌పూర్‌లో దమనకాండ సృష్టించి, రామన్నపేటను రావణకాష్టం చేసి, లగచర్ల రైతులను జైలుపాలు చేసి, అల్లుడి కళ్లలో ఆనందం చూసినందుకా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. "రైతు పండుగలా ?

పండుగలు మీకు, పస్తులు రైతులకు, చెప్పింది బారానా, చేసింది చారానా, కల్లాల్లో ధాన్యం పోసి, కళ్లల్లో వత్తులు వేసుకొని, కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్న రైతులు. నిబంధనలపేరుతో కొర్రీలు పెట్టి కొనుగోళ్లు చేపట్టకపోవడంతో, అడ్డికి పావుశేరు లెక్కన దళారులకు అమ్ముకుంటున్నారు" అని కేటీఆర్ ఫైర్ అయ్యారు.



వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ

**ప్రమాణస్వీకారం**

2లో



**అదుపుతప్పిన బస్సు బోల్తా**


2లో



**ఇజ్రాయెల్- హిజ్బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం**

2లో

## పార్టీ మార్పుపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం



హైదరాబాద్: పార్టీలు మారిన ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లకుండా ఆదేశించాలని కోరుతూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అసెంబ్లీ నిర్ణయాల్లో జోక్యం చేసుకోకుండా, తీర్మానాల్లో ఓటు వేయకుండా ఆదేశించాలని తన పిటిషన్ లో పాల్ కోరారు. ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు పార్టీలు మారితే ప్రజల్లో నమ్మకం పోతుందని చెప్పారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోకపోతే పార్టీలు మారడం సహజమైపోతుందని తెలిపారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... పిటిషన్ ను కొట్టివేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నిర్ణయం ప్రస్తుతం అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఉందని హైకోర్టు తెలిపింది. ఈ అంశంపై తగిన సమయంలో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఇటీవల వెలువరించిన తీర్పులో పేర్కొన్నామని చెప్పింది.

## ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి

పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : సీఎం రేవంత్‌రెడ్డి



2లో..

## దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్



2లో..

దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ భార్తీచేస్తాం

మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క

# హాస్టళ్లలో ఘటనల వెనక రాజకీయ కుట్రలు



**హైదరాబాద్:**రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో జరుగుతున్న వరుస ఘటనల వెనక రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని మంత్రి సీతక్క ఆరోపించారు. విచారణ జరిపి బాధ్యులపై క్రిమినల్ కేసులు పెడతామని స్పష్టం చేశారు. కేటీఆర్.. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ రావాలని, ఇథనాల్ కంపెనీకి అనుమతులు ఎవరిచ్చారో అక్కడే తేలుద్దామని సవాల్ విసిరారు. మంత్రి గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. వసతి గృహాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలు దురదృష్టకరమని.. విచారణ జరిపి త్వరలో కుట్రదారులను బయటపెడతామన్నారు. అవసరమైతే బాధ్యులైన అధికారులను సర్వీస్ నుంచి తొలగిస్తామని వెల్లడించారు. 2022లో భారాస అధికారంలో ఉన్నప్పుడే నాటి మంత్రి కేటీఆర్.. దిలావర్‌పూర్‌లో ఇథనాల్ పరిశ్రమకు అనుమతి ఇప్పించారని, కేసీఆర్ సంతకంతో అనుమతులిచ్చారని సీతక్క తెలిపారు. త్వరలోనే ఆ పత్రాలను బయటపెడతామన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు భాజపా కూడా మద్దతు తెలిపిందన్నారు.

ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ పెడతామని చెప్పారు . 'భారాస హయాంలో గ్రామ సభలు నిర్వహించకుండా ఎన్నో పరిశ్రమలకు

అనుమతులిచ్చారు. మేం ముందుగా గ్రామసభలు పెట్టి స్థానికుల అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ సందర్భంగా భారాస నేతలు ఒకరిద్దరిని రెచ్చగొట్టి అధికారులపైకి ఉసిగొల్పుతున్నారు'

**రాష్ట్రంలోని సంక్షేమ వసతి గృహాల్లో జరుగుతున్న వరుస ఘటనల వెనక రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని మంత్రి సీతక్క ఆరోపించారు.**

**ఇథనాల్ పరిశ్రమకు అనుమతి ఎవరిచ్చారో తేలుద్దామని సవాల్**

## వయనాడ్ ఎంపీగా ప్రియాంకగాంధీ ప్రమాణస్వీకారం

**ముంబై:** కాంగ్రెస్ సీనియర్ నేత ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా ప్రియాంక తన తల్లి, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ, సోదరుడు, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి పార్లమెంట్‌కు చేరుకున్నారు. లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ఆమెతో ప్రమాణం చేయించారు. పోడియం వద్దకు వెళ్లిన ప్రియాంక.. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారి లోక్‌సభలో అడుగుపెట్టిన ప్రియాంక.. చాలా సంతోషంగా ఉందన్నారు. ఇక ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి సోనియా, రాహుల్‌తోపాటు.. ప్రియాంక పిల్లలు రైహాన్ వాద్రా, మిరయా వాద్రా కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా తన తల్లికి శుభాకాంక్షలు తెలిపారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు.

## ఫుట్ మెజారిటీ వచ్చినా ఎందుకు సీఎంను ఎంపిక చేయడం లేదు : సంజయ్‌రౌత్

**ముంబై:** మహారాష్ట్రలో ఎన్నికల ఫలితాలు విడుదలై రోజులు గడుస్తున్నా, మహాయుతి కూటమి ఫుల్ మెజారిటీ సాధించినా ఇంకా ముఖ్యమంత్రిని ఎందుకు ఎంపిక చేయడం లేదని ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ ప్రశ్నించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఇతర కూటమి నేతలు తమ ముఖ్యమంత్రిని ఎందుకు ఎంపిక చేయలేదని రౌత్ నిలదీశారు. అదేవిధంగా మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేపై కూడా సంజయ్ రౌత్ మండిపడ్డారు. శివసేన పేరుతో ఏక్‌నాథ్ షిండే బాలాసాహెబ్ పేరును రాజీకీయాలకు వాడుకుంటున్నారని, కానీ ఆయన పార్టీకి సంబంధించిన నిర్ణయాలు మాత్రం ఢిల్లీలో జరుగుతున్నాయని విమర్శించారు. బాలాసాహెబ్ పేరుతో నిర్ణయాలు జరగాల్సింది ఢిల్లీలో కాదని, ముంబైలో అని అన్నారు. బాలాసాహెబ్ థాకరే ఎన్నడూ బీజేపీ నేతలను కలవడం కోసం ఢిల్లీకి వెళ్లలేదని, అటల్ బిహారీ వాజ్‌పేయి, ఎల్‌కే అద్వానీ లాంటి నేతలే ఆయనను కలిసేందుకు ముంబైకి వచ్చేవారని చెప్పారు. అసలైన శివసైనికులుగా తామెన్నడూ ఢిల్లీకి వెళ్లి వాళ్లను (బీజేపీ నేతలను) భిక్షమడగలేదని ఎద్దేవా చేశారు.

## అదుపుతప్పిన బస్సు బోల్తా
### 60 మంది విద్యార్థులకు గాయాలు

**బెంగళూరు:** విహార యాత్రకు వెళ్లిన స్కూల్ బస్సు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో 60 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు నిదానంగా ఒకవైపు ఒరిగిపోవడంతో విద్యార్థులు స్వల్ప గాయాలతో బయటపడ్డారని, లేదంటే మరింత ఘోరం జరిగేదని బాధిత విద్యార్థులు చెబుతున్నారు. కర్ణాటకలోని ఓ పాఠశాలకు చెందిన 60 మంది విద్యార్థులను ఉపాధ్యాయులు గురువారం ఉదయం హంపి, విజయపురలకు విహారయాత్రకు తీసుకెళ్లారు. బస్సు కొప్పాల్‌లోని గంగావతి సమీపానికి చేరుకోగానే బోల్తా పడింది. ప్రమాదంలో బస్సులో ఉన్న విద్యార్థులతోపాటు ఏడుగురు ఉపాధ్యాయులు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకుని క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇజ్రాయెల్- హిజ్బొల్లా కాల్పుల విరమణ ఒప్పందం

ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్య 13 నెలల పోరాటానికి తెరపడింది. ఇరు వర్గాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. ఈ ఒప్పందం బుధవారం నుంచి అమలులోకి వచ్చింది. లెబనాన్‌లో పోరాటాన్ని నిలిపివేసి, 'హిజ్బొల్లా, ఇతర ఉగ్రవాద సంస్థల నుంచి ఇజ్రాయెల్‌ను రక్షించడం' ఈ ఒప్పందం లక్ష్యం అని యుఎస్, ఫ్రాన్స్ సంయుక్త ప్రకటన విడుదల చేశాయి. 'శాశ్వత కాల్పుల విరమణ' లక్ష్యంగా ఈ ఒప్పందం జరిగిందని బైడెన్ ప్రకటించారు. ఒప్పందంలో భాగంగా, 60 రోజులలో హిజ్బొల్లా బ్లూ లైన్ (లెబనాన్, ఇజ్రాయెల్ మధ్య అనధికారిక సరిహద్దు), లిటాని నదికి (ఉత్తర దిశకు సుమారు 30 కి.మీ
దూరం) మధ్య ఉన్న ప్రాంతం నుంచి తన ÷టైర్లను, ఆయుధాలను తొలగిస్తుంది. లెబనాన్ సైన్యం ఆ ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకుంటుంది. ఆయుధాలు, సైనిక నిర్మాణాలు తొలగిస్తారు, వాటిని మళ్లీ అక్కడ పునర్నిర్మించకుండా చూసుకుంటాయి. అదే 60 రోజులలో ఇజ్రాయెల్ నెమ్మదిగా తన దళాలను, పౌరులను అక్కడి నుంచి ఉపసంహరించుకుంటుంది. సరిహద్దుకు ఇరువైపులా ఉన్న ప్రజలు తమ ఇళ్లకు తిరిగి రావడానికి ఇది వీలు కల్పిస్తుందని బైడెన్ చెప్పారు. అమెరికా అధికారి ప్రకారం.. దక్షిణాన హిజ్బుల్లా స్థానంలో ఐదు వేల మందితో కూడిన లెబనాన్ దళాలను మోహరించడం ఈ ఒప్పందంలో ఉంది.
అయితే, దీని గురించిన దోళనలు ఉన్నాయి. లెబనాన్ సైన్యం కాల్పుల విరమణను ఎలా అమలు చేస్తుంది? అవసరమైతే అది హిజ్బొల్లాతో తలపడుతుందా? ఇది బలమైన మత, జాతి సమూహ విభేదాలున్న దేశంలో పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. అయితే, ఒప్పందం ప్రకారం బాధ్యత లను పూర్తిగా నెరవేర్చడానికి తమ వద్ద తగినంత నిధులు, సిబ్బంది, సామగ్రి లేవని లెబనాన్ సైన్యం పేర్కొంది. కాగా, మిత్రదేశాల సహాయంతో లెబనాన్‌కు ఈ సమస్య నుంచి సడలింపు దొరకవచ్చు. హిజ్బొల్లా ప్రస్తుతం బలహీనంగా ఉందని చాలామంది పాశ్చాత్య అధికారులు అంటున్నారు. మొత్తం దేశంపై నియంత్రణను తిరిగి పొందడానికి లెబనాన్ ప్రభుత్వానికి ఇది
అవకాశంగా మారింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1701పై ఆధారపడి ఈ
ఒప్పందం జరిగింది. ఇదే 2006లో ఇజ్రాయెల్, హిజ్బొల్లా మధ్యన జరిగిన యుద్ధాన్ని ముగించింది. 1701 తీర్మానం ప్రకారం, లిటాని నదికి దక్షిణాన ఉన్న ప్రాంతంలో లెబనీస్ ప్రభుత్వ, యూఎన్ శాంతి పరిరక్షక దళం (యునిఫిల్) మినహా ఎలాంటి సాయుధ గ్రూపులు లేదా ఆయుధాలు ఉండకూడదు. అయితే, ఈ నిబంధనలను ఉల్లంఘించారని ఇరువర్గాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. హిజ్బొల్లా అక్కడ మౌలిక సదుపాయాలను నిర్మించిందని ఇజ్రాయెల్ వాదిస్తోంది. తమ భూభాగంపై సైనిక విమానాలు తీసుకొచ్చి ఇజ్రాయెల్ తీర్మానాన్ని ఉల్లంఘించిందని లెబనాన్ అంటోంది. ఈసారి ఉల్లంఘనలను గుర్తించడానికి యునిఫిల్, లెబనాన్, ఇజ్రాయెల్‌లతో కూడిన ప్రస్తుత పర్యవేక్షణ వ్యవస్థలో అమెరికా, ఫ్రాన్స్ చేరుతాయని యుఎస్ అధికారి ఒకరు తెలిపారు. మరోవైపు, అమెరికా మద్దతుతో లెబనాన్‌లో స్వేచ్ఛగా సైనిక చర్య తీసుకునే హక్కు ఇజ్రాయెల్‌కు ఉందని ప్రధాని నెతన్యాహు అన్నారు. ' ఒప్పందాన్ని ఉల్లంఘించి, హిజ్బొల్లా ఆయుధాలు పొందడానికి ప్రయత్నిస్తే.. మేం దాడి చేస్తాం. సరిహద్దుల్లో ఉగ్రవాద కేంద్రాలను పునర్నిర్మిస్తే దాడులు చేస్తాం.

# మేనిఫెస్టోలో ప్రగల్భాలు పలికి.. అమలుల్లో మాత్రం శూన్యం

హైదరాబాద్: ప్రతి చిన్న గ్రామానికి ప్రైమరీ స్కూల్, ప్రతి రెవెన్యూ గ్రామానికి అప్పర్ ప్రైమరీ స్కూల్, హైస్కూల్ ఏర్పాటు చేస్తామని అభయహస్తం మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ప్రగల్భాలు పలికారని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం కాకముందే జీరో స్కూల్ పేరిట 1,899 స్కూల్‌లు, 10 మందిలోపు విద్యార్థులు 4,314 స్కూళ్లు మొత్తం కలిపి 6,213 స్కూల్స్‌ని శాశ్వతం గా మూసి వేసే ప్రణాళికలో భాగంగానే ఆ స్కూల్లో పనిచేసే 5,741 మంది టీచర్లను బదిలీ



చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం కోసం 7,289 కోట్లతో మన ఊరు మన బడి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం సన్న బియ్యంతో పౌష్టిక ఆహారం అందించారని హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ సర్కారు వచ్చీ రాగానే సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీం రద్దు చేయడం, మన ఊరు మన బడి ప్రోగ్రాం కొనసాగించకపోవడం, పురుగులన్నం, విషాహారంతో మధ్యాహ్న భోజనం వల్ల ప్రభుత్వ పాఠశాల పరపతి తగ్గి ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతోందని పేర్కొన్నారు. ఒక్క సంవత్సరం లోనే 6,213 ప్రభుత్వ స్కూల్స్ మూత పడే దుస్థితికి రేవంత్ సర్కారు దిగజార్చిందని మండిపడ్డారు.

## ఈనెల 30 నుంచి బీఆర్ఎస్ 'గురుకుల బాట'
### డిసెంబర్ 07 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహణ



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమానికి సిద్ధమైంది. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఓ ప్రకటనలో తెలిపారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం పట్టనుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరాలను వెల్లడించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 07 వరకు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమం ఉంటుందని ప్రకటించారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను పరిశీలించనున్నారు. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నేతలు ఇందులో పాల్గొంటారని కేటీఆర్ చెప్పారు. గురుకుల, పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని కేటీఆర్ విమర్శించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థుల మరణించారని%ా%. ఇందులో 38 ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరిగాయని తెలిపారు. పాలన గాలికొదిలేసి నేరపూరిత నిర్లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పొట్టన బెట్టుకుంటోందని ఆరోపించారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరని%ా% ముఖ్యమంత్రికి ఢిల్లీకి తిరిగేందుకే సమయం సరిపోతలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. విద్యార్థులు చనిపోతున్నా ఒక్క సమీక్ష కూడా నిర్వహించని ప్రభుత్వానికి ఉసురు తప్పదని కామెంట్స్ చేశారు. గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూళ్ల పరిస్థితులను అధ్యయనం చేసేందుకు బీఆర్ఎస్ తరఫున అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులతో గురుకుల అధ్యయన కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. నవంబర్ 30 నుంచి డిసెంబర్ 7 వరకు రాష్ట్రవ్యాప్తంగా గురుకుల బాట కార్యక్రమం ఉంటుందని తెలిపారు. కమిటీ నివేదికను పార్టీకి సమర్పిస్తుందని వివరించారు. ఈ నివేదికలోని అంశాలను శాసనసభ వేదికగా లేవనెత్తనున్నట్లు ప్రకటించారు.

# ఉభయ సభలు నేటికి వాయిదా

న్యూఢిల్లీ:పార్లమెంట్ ఉభయసభల్లో వరుసగా మూడో రోజు కూడా రభస కొనసాగింది. అమెరికాలో అదానీ సంస్థపై కేసుకు సంబంధించి చర్చ చేపట్టాలని కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు డిమాండ్ చేయడంతో ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. దాంతో ముందుగా ఉభయసభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు సభలు పునఃప్రారంభమైన తర్వాత కూడా ఉభయసభల్లో సేమ్ సీన్ రిపీట్ అయ్యింది. దాంతో సభలు రెండు రేపటికి వాయిదాపడ్డాయి.
గురువారం ఉదయం లోక్‌సభ ప్రారంభం



కాగానే ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో కొత్తగా ఎన్నికైన ఎంపీలు ప్రమాణస్వీకారాలు చేశారు. వాయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంకాగాంధీ వాద్రా, నాందేడ్ ఎంపీగా రవీంద్ర వసంత్‌రావు చవాన్ ప్రమాణం చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా వారి చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆ తర్వాత ప్రతిపక్షాలు అదానీ అంశంపై చర్చకు పట్టుబట్టడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలో కూడా అదే పరిస్థితి నెలకొనడంతో రేపటికి వాయిదా పడింది.

## దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు




న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ప్రశాంత్ విహార్ ప్రాంతంలోని పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో గల ఓ స్వీట్ షాప్‌లో గురువారం ఈ ఘటన చోటు చేసుకుంది. పేలుడు ధాటికి చుట్టుపక్కల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గురువారం ఉదయం 11:48 గంటల సమయంలో స్వీట్ షాప్ వద్ద పేలుడు సంభవించినట్లు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందింది. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. ఈ మేరకు ఆ ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు. ప్రమాద స్థలిలో తెల్లటి పొడి లాంటి పదార్థం దొరికినట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## ఫుడ్ పాయిజన్‌పై స్పందించిన సీఎం

**తరచూ స్కూళ్లు, హాస్టళ్లను తనిఖీ చేయాలి**

**పిల్లల ఆహారంపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : సీఎం రేవంత్‌రెడ్డి**

హైదరాబాద్: విద్యార్థులకు పరిశుభ్ర వాతావరణంలో పౌష్టికాహారం అంచించాలని సీఎం రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తరచూ స్కూళ్లు, గురుకులాలను తనిఖీ చేయాలన్నారు. వసతి గృహాల్లో ఆహార కల్తీకి బాధ్యులైనవారి వేటు వేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల స్కూళ్లలో ఉన్న విద్యార్థులను కన్న బిడ్డల్లా చూడాలని, వారికి పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి అలక్ష్యానికి తావు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారానికి సంబంధించి చోటుచేసుకుంటున్న ఘటనలపై ముఖ్యమంత్రి పలుమార్లు సమీక్షించారు. కలెక్టర్లు తరచూ పాఠశాలల, వసతిగృహాలు, గురుకుల పాఠశాలలను తనిఖీ చేయాలని.. అనంతరం అందుకు సంబంధించిన నివేదికలను సమర్పించాలని సీఎం ఆదేశించారు. పలుమార్లు ఆదేశాలు ఇచ్చినా పొరపాట్లు చోటుచేసుకుంటుండంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఉదాసీనంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు. విద్యార్థులకు ఆహారం అందించే విషయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు రుజువైతే వారిని ఉద్యోగాల నుంచి తొలగించేందుకు వెనుకాడమని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థులకు మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో వేల సంఖ్యలో ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడంతో పాటు వారికి పౌష్టికాహారం అందించేందుకు డైట్ చార్జీలు పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విద్యార్థుల విషయంలో తాము సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నప్పటికీ కొందరు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అటువంటి శక్తుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని, బాధ్యులైన వారిని చట్టప్రకారం శిక్షిస్తామని ముఖ్యమంత్రి హెచ్చరించారు. వసతిగృహాల్లో ఆహారం విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా పుకార్లు సృష్టించడంతో పాటు లేని వార్తలను ప్రచారం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల్లో భయాందోళనలు సృష్టిస్తున్నారని.. వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# దివ్యాంగుల త్వరలోనే రూ.6,000 పింఛన్



హైదరాబాద్: మహిళా, శిశు, దివ్యాంగుల సం క్షేమ శాఖల మంత్రి సీతక్క తాజాగా పెన్షన్‌కి సంబంధించి కీలక ప్రకటన చేశారు. దివ్యాంగుల పింఛన్‌ని త్వరలోనే రూ.6,000కి పెంచుతామని అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మంత్రి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పింఛన్ పెంపుపై ఆమె మాట్లాడారు. అలాగే దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలనూ నింపుతామని అన్నారు. మిగతా వారికీ పెంపు?: పెన్షన్ పెంపు అనేది ఒక్క దివ్యాంగులకు మాత్రమే ఉండదు. పెంచితే.. అన్ని రకాల పింఛను దారులకూ పెంపు ఉంటుంది. ఆ రకంగా చూస్తే వృద్ధులు, బీడీ కార్మికులు ఇలా అందరికీ పెంపు వర్తిస్తుంది. అందువల్ల పెన్షన్ పెంపు అనేది ఇప్పుడు కీలక అంశంగా మారింది. పెంపు ఎప్పుడో మంత్రి క్లారిటీ ఇవ్వలేదు. అతి త్వరలో అన్నారు. అది ఎప్పుడో మాత్రం చెప్పలేదు. డిసెంబర్‌లో పెంపు ఉండే అవకాశాలు లేవు. ఎందుకంటే.. మిగిలిన రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకాలకు ఇచ్చేందుకే డబ్బు లేదు. అలాంటప్పుడు పెన్షన్ పెంపు డిసెంబర్‌లో ఉండటం కష్టమే. మరి జనవరి నుంచి ఇస్తారా అనేది చూడాలి. డిసెంబర్ 7 నాటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది. అందువల్ల జనవరి నుంచి పెన్షన్ పెంచితే, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది. పెంచకపోతే మాత్రం పెన్షన్ దారులను మోసం చేసినట్లే అవుతుంది. అందుకే.. పెంపు ఎప్పుడా అని వారు ఎదురుచూస్తున్నారు. ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో మాట ఇచ్చినట్లుగానే పెన్షన్లను పెంచాయి. కూటమి ప్రభుత్వం జూన్‌లో అధికారంలోకి వచ్చినా, పెన్షన్లను మాత్రం ఏప్రిల్ నుంచే పెంచింది. దాంతో ఏపీలో పెన్షనర్లు ఆనందం వ్యక్తం చేశారు. తెలంగాణలో మాత్రం పెన్షన్లను పెంచకపోవడంతో వారంతా.. పెంపు ఎప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా పెంచితే, వారు కూడా హర్షం వ్యక్తం చేస్తారు.

# విశాఖను భయపెడుతున్న డయేరియా కేసులు..

అమరావతి,: మహా విశాఖ నగర పాలక సంస్థలో డయేరియా కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో చాలావరకు భయాందోళనలు నెలకొన్నాయి. విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం నగరంలో డయేరియా కేసులు ఒక్కసారిగా 13 నుంచి 16 వరకు నమోదయ్యాయి. దీంతో నగరంలో భయాందోళనలు మొదలయ్యాయి. సాధారణంగా చలికాలం మొదట్లో, వర్షాకాలం మధ్యలో ఎక్కువగా డయేరియా కేసులు నమోదు అవుతుంటాయి. అయితే ఈ శీతాకాలం సీజన్లో ప్రస్తుతం 16 కేసులు నమోదు అవడంతో అధికారులు కూడా అప్రమత్తమయ్యారు. ముఖ్యంగా ఎందుకు 16 కేసులు నమోదు అయ్యాయనే విషయం మీద ఇప్పటికే విచారణ మహా విశాఖ నగర పాలకసంస్థ (జీవీఎంసీ) పరిధిలో 98 వార్డులు ఉన్నాయి. ఈ 98 వార్డుల్లో మురికివాడలనేవి చాలా తక్కువగా ఉన్నాయి. 98 వార్డుల్లో 15 నుంచి 20 కి లోపే వేళ్లపై లెక్కపెట్టుకునేలా మాత్రమే మురికివాడల్లో నివసించే ప్రజలు ఉంటున్నారు. అటు గాజువాక నుంచి ఇటు భీమిలి వరకు చాలా వరకు ప్రాంతాల్లో శానిటేషన్ సిబ్బంది అప్పటికప్పుడు పరిశుభ్రత చర్యలు చేపడుతూ వస్తుంది. ముఖ్యంగా ఉదయం ఇళ్ల వద్ద చెత్తలు తీసే దగ్గరనుంచి సాయంత్రం వరకు చాలా ప్రాంతాల్లో నిల్వ నీరు లేకుండా చేస్తోంది. ఇక డయేరియా ఎక్కువగా వచ్చేది నిల్వనీరు, మురుగునీటి వల్లేనన్న సంగతి తెలిసిందే. ఈ అపరిశుభ్ర నీటిని ఆశ్రయించి దోమలు, ఈగలు వంటి కీటక జాతి పుడుతుంది. ఇందులో కొన్ని రకాల దోమల వల్ల డయేరియా కేసులు వచ్చే అవకాశం నేపథ్యంలో ప్రస్తుతం అన్నిచోట్ల కూడా శానిటేషన్‌ను తీవ్రతరం చేసింది జీవీఎంసీ. ప్రస్తుతం విశాఖపట్నం, గోపాలపట్నం అలాగే 104 ఫోర్ ఏరియా ప్రాంతంలో డయేరియా కేసులు నమోదయ్యాయి. దాదాపు 16 వరకు కేసులు నమోదైనట్టు అధికారికంగా అధికారులు ధృవీకరించారు. వీరందరికీ చికిత్స అందిస్తున్నారు. వీరిలో 13 మందికి ప్రస్తుతం ఏ ప్రాణాపాయం లేదని, కోలుకున్నారని అధికారులు చెబుతున్నారు. మరో ముగ్గురు పరిస్థితి కాస్త ఇబ్బందిగా ఉన్నప్పటికీ వారు కూడా కోలుకుంటారని జీవీఎంసీ అధికారులు చెబుతున్నారు. మరోవైపు ఈ విషయంపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, జగదీశ్వరరావు ప్రత్యేక చర్యలు చేపట్టారు. డయేరియాకి గురైన 16 మంది బాధితులను విశాఖ కెజిహెచ్ కి తరలించి ప్రత్యేక వైద్యం అందించారు. చికిత్స అందించి 13 మందిని ఇప్పటికే ప్రాణాపాయం లేకుండా చేశారు. మిగతా ముగ్గురిని కూడా రేపు డిశ్చార్జ్ చేస్తామని ఎవరికీ ప్రాణాపాయం లేదని డిఎంహెచ్‌వో జగదీశ్వరరావు చెబుతున్నారు. అయితే ఇది ఎందువల్ల వచ్చిందనే విషయం మీద ఇప్పటికే విచారణ చేశామని, వీళ్లందరికీ ఫుడ్ పాయిజన్ వల్ల మాత్రమే డయేరియా వచ్చిందని అంటున్నారు. ముఖ్యంగా దోమల కారణంగా ఏ డయేరియా కేసు నమోదు కాలేదని, కేవలం ఫుడ్ పాయిజన్ వల్ల మాత్రమే ఈ 16 కేసులు నమోదయ్యాయని అంటున్నారు. ఇవి కూడా రేపు సాయంత్రం కల్లా మొత్తం క్లియర్ అయిపోతాయని డిఎంహెచ్‌వో జగదీశ్వరరావు చెబుతున్నారు.

# జ్యోతిరావు పూలే" ఆశయాలు సాధించాలి.










**తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ పిలుపు.**

**సత్యశోధక్ పాఠశాలలో ఘనంగా పూలే వర్ధంతి.**

**పాల్గొన్న సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్. నర్సయ్య.**

**వేగుచుక్క న్యూస్, సిరికొండ, నవంబర్ 28:**

నవ సమాజ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశ జ్యోతి మహాత్మా "జ్యోతిరావు పూలే" ఆశయాలను సాధించాలని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ పిలుపునిచ్చారు. సమాజంను పట్టి పీడిస్తున్న అంటరాని తనం, కుల, మత బేధాలను నిర్మూలనకు ఆనాడే పూలే ఉద్యమించాడని పేర్కొన్నారు. సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సంఘ సంస్కర్త, సామాజిక విప్లవోద్యమ పితామహుడు, సత్యశోధక్ సమాజ్ స్థాపకుడు మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని గురువారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్, టిపిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హందాన్, సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ ఆర్ నర్సయ్యతో కలిసి జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూల మాలవేసి, నివాళు లర్పించారు. అనంతరం చైర్మన్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో తాహెర్ బిన్ హందాన్ మాట్లాడారు. అతి సామాన్యమైన కుటుంబంలో జన్మించి, అస్పృష్యత, అంటరానితనంతో కూరుకు పోయిన ఆనాటి సమాజంలో మార్పుకోసం పూలే పోరాడారని అన్నారు. చదువుతోనే సమాజంలోని సామాజిక రుగ్మతలను రూపుమాపవచ్చని జ్యోతి రావు పూలే నిరూపించారని అన్నారు. ఉన్నతమైన సమాజ నిర్మాణానికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావ్ పూలే అని అన్నారు. సమాజ హితమే లక్ష్యంగా, సత్యన్వేషణనే ధ్యేయంగా, సాంఘీక వివక్షతల అంతం, అందరికీ విద్య, మహిళా సాధికారత ప్రధాన అంశాల సాధనకు కృషి చేసిన దార్శనికుడు పూలే అని కొనియాడారు. మారుమూల ప్రాంతంలో విద్యతో పాటు సామాజిక చైతన్యం కోసం సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ నిరంతరం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. జ్యోతిరావ్ పూలే స్ఫూర్తితో వివక్షత లేని సమాజ నిర్మాణం మనందరి స్వప్నం కావలని, మానవీయ విలువలు, తారతమ్యాలు లేని నవ సమాజ నిర్మాణంలో మనందరం భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ సంధర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు ముఖ్య అతిథి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర ప్రతినిధి కె. సాల్మన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాకారం రవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిల్లుల చెల్లింపుల్లో జాప్యం చేస్తే కఠిన చర్యలు.

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, నవంబర్ 28 :**

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా వెంటనే ట్యాబ్ ఎంట్రీలు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ట్యాబ్ ఎంట్రీలలో నిర్లక్ష్యానికి తావిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. డిచ్పల్లి మండలం రాంపూర్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ గురువారం సందర్శించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించినప్పటికీ, ట్రక్ షీట్లను తెప్పించుకోవడంలో, ట్యాబ్ ఎంట్రీలు చేయడంలో జాప్యం జరుగుతుండడాన్ని గమనించిన కలెక్టర్ కేంద్రం నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం




చేశారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో వారి ఖాతాలలో బిల్లుల చెల్లింపులు జరిగేలా చొరవ చూపాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు అలసత్వ వైఖరిని ప్రదర్శిస్తున్నారని నిలదీశారు. బిల్లుల కోసం రైతులు నిరీక్షించే పరిస్థితి ఉత్పన్నం కాకుండా సత్వరమే ఆన్లైన్లో వివరాలను నమోదు చేసేలా పర్యవేక్షణ చేయాలని స్థానిక తహశీల్దార్ కు బాధ్యతలు పురమాయించారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల వివరాలను ఆరా తీసిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.కొనుగోలు కేంద్రం నుండి ధాన్యం బస్తాలు తరలించిన తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ రైస్ మిల్లుల వద్ద తరుగు పేరిట కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. ఏ దశలోనూ రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, వారు నష్టపోకుండా సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం తరలించిన రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, వెంటనే బిల్లుల చెల్లింపులు జరిగేలా చూస్తామని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి.

### - టియు వైస్ ఛాన్సలర్ ఆచార్య పి. యాదగిరి రావు.

**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి నవంబర్ 28:**




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం యువతి యువకులు అందరూ కృషి చేయాలని తెలంగాణ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య పి యాదగిరి రావు పిలుపునిచ్చారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో రూపొందించిన గోడ పత్రాలను వైస్ ఛాన్సలర్ చాంబర్లో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి రావు మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం వలన శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా నష్టం జరగడంతో పాటు ప్రాణ నష్టం సంభవిస్తుంది తెలిపారు. గంజాయి, సిగరెట్, అల్ప్రా జోలంతో తయారుచేసిన కల్తీకల్లుకు బానిసలు కాకూడదని తెలిపారు. దీనివల్ల భవిష్యత్తు పరిణామాలు దారుణంగా ఉంటాయని, కాబట్టి ప్రతి ఒక్కరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు.దీని కొరకు త్వరలో తెలంగాణ విశ్వవిద్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని, తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలో యాంటీ డగ్స్ కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఈ గోడ పత్రిక విడుదల కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య అరతి, ఆడిట్ సెల్ డైరెక్టర్ ఆచార్య చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా పాలన కాదు.. సీఎం రేవంత్‌రెడ్డి ఫ్రస్టేషన్ పాలన.

### - బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 28:**

రాష్ట్రంలో సాగుతున్నది ప్రజా పాలన కాదని.. సీఎం రేవంత్‌రెడ్డి ఫ్రస్టేషన్ పాలన అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి విమర్శించారు. రేవంత్ రెడ్డి '23వ పులకేశీ'లో నటుడు వడివేలులా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోందని అన్నారు. రైతులకు బోనస్ అనేది ఒక బోగస్ పథకమని వ్యాఖ్యానించారు. అన్నదాతలు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారన్నారు. గురుకులాల్లో విషాహారం తిని విద్యార్థులు మృత్యువాత పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదన్నారు. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ జిల్లాలోని కల్లు బట్టిల్లో కమీషన్లు ప్రారంభించారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు వత్తాసు పలుకుతున్న అధికారుల పేర్లను పింక్ బుక్కులో ఎక్కిస్తున్నామని.. అధికారంలోకి రాగానే వడ్డీతో సహా చెల్లిస్తామని వ్యాఖ్యానించారు. దీక్షా దివస్‌కు నాయకులు, కార్యకర్తలు, తెలంగాణవాదులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జెడ్పీ మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, నుడా మాజీ ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు రాంకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు

## జిజిఎచ్ లో సదుపాయాలపై ప్రజా సంఘాల సర్వే.

### - అడ్డుకున్న ఆసుపత్రి సిబ్బంది.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 28:**

ప్రభుత్వ జిల్లా జనరల్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సదుపాయాలపై పివైఎల్, పి ఓడబ్ల్యు ఆధ్వర్యంలో గురువారం సర్వే కార్యక్రమం చేపట్టారు. అయితే సర్వేను ఆసుపత్రి సిబ్బంది అడ్డుకోవడంతో ప్రజాసంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీవైఎల్ డివిజన్ అధ్యక్షులు ఎం. సాయిబాబా, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సంధ్యారాణి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు, సిబ్బంది కొరత, పేషెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే చేయాలని తమ రాష్ట్ర కమిటీలు పిలుపునిచ్చాయన్నారు. అందులో భాగంగా జిల్లా జనరల్ ఆసుపత్రికి వెళితే అక్కడి సెక్యూరిటీ సిబ్బంది, అధికారులు, డాక్టర్లు




కనీసం పేషంట్లతో మాట్లాడడాన్ని కూడా అడ్డుపడటం, పోలీసులతో, సెక్యూరిటీ సిబ్బందితో దౌర్జన్యంగా బయటకు పంపడం బాధాకరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించకుండా, డాక్టర్లు సమయపాలన పాటించకపోవడం, సరియైనటువంటి పరికరాలు లేకపోవడం, త్రాగునీరు అన్ని అంతస్తులలో అందుబాటులో ఉంచకపోవడం, పరిశు భ్రతను పాటించకపోవడం వంటి తీవ్ర సమస్యలు ఉన్నాయన్నారు. వైద్యం కొరకు వచ్చిన ప్రజలకు కనీసం సరిపడా టాబ్లెట్లు లేవన్నారు. బయట కొనుక్కోమని సిబ్బంది చెప్పడం సిగ్గుచేటన్నారు. స్ట్రెచ్చర్, వీల్ చైర్లు సరిపడా లేవన్నారు. పేషంట్లను వారి బంధువులే నడిపించుకుంటూ తీసుకెల్లె పరిస్థితి ఉందన్నారు. లిఫ్ట్ లు అన్ని పనిచేయడం లేదన్నారు. సమస్యలకు నిలయంగా మారిన జిల్లా జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు సందర్శించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆసుపత్రిలో సమస్యలు పరిష్కరించకుండా సమస్యలనూ తెలుసుకొనే అవకాశం ఇవ్వకుండా వ్యవహరించిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ఆసుపత్రి సమస్యలపై, ఆసుపత్రి అధికారులు సిబ్బంది వైఖరిపై ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ నాయకులు అమూల్య, రజిత, లలిత, పివైఎల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దండు మహేష్, ఉపాధ్యక్షులు మోహన్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# మహా సీఎంగా దేవేంద్ర

ముంబై:మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీస్‌కు రూట్‌క్లియర్ అయ్యింది. మహారాష్ట్ర సీఎం పేరును బీజేపీ హైకమాండ్ ఢిల్లీలో ప్రకటించింది. మహారాష్ట్ర సీఎం ఎంపికపై గురువారం ఢిల్లీలో కీలక సమావేశం జరగనుంది.. ఈ సమావేశానికి మహాయుతి నేతలు హాజరుకానున్నారు.. ఃఏఖ అగ్రనేత అమిత్ షా.. షిండే, పవార్, ఫడ్నవీస్ సమావేశం కానున్నారు. సీఎం ఎవరన్నది ఈ సమావేశం అనంతరం ప్రకటించనున్నారు.. సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండే అవకాశం ఉంది.. బీజేపీకి ఎక్కువ సీట్లు వచ్చిన నేపథ్యంలో ఈసారి సీఎం పదవి ఆ పార్టీ నేతకే వరించే ఛాన్స్ ఉంది.మహాయుతి నేతలతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమావేశం కానున్నారు.. రాత్రి వినోద్ తావ్డేతో సమావేశమై సుదీర్ఘంగా చర్చించిన అమిత్ షా.. షిండేను ముఖ్యమంత్రిగా కొనసాగించకపోతే మరాఠా సామాజిక వర్గం ఎలా స్పందిస్తుంది.. అన్న అంశంపై చర్చించారు.. ఈ నేపథ్యంలోనే..ఇదిలాఉంటే.. ముఖ్యమంత్రి రేసు నుంచి తప్పుకుంటునట్టు స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు శివసేన నేత ఏక్‌నాథ్‌షిండే.. బీజేపీ ముఖ్యమంత్రి పదవి తీసుకుంటే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, నరేంద్ర మోదీ ? అమిత్‌షా తీసుకునే నిర్ణయానికి పూర్తిగా కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు షిండే.. సీఎం పదవి కోసం తాను అలిగి , ఇంట్లో కూర్చునట్టు వస్తున్న వార్తల్లో నిజం లేదని స్పష్టం చేశారు ఏక్‌నాథ్ షిండే. పోరాటం తన రక్తంలోనే ఉందన్నారు. సీఎం అంటే కామన్‌మ్యాన్ అన్న భాష్యం చెప్పారు. తాను ముఖ్యమంత్రిలా ఎప్పుడు భావించలేదని, ఒక సామాన్యుడి లాగే పదవిలో కొనసాగినట్టు స్పష్టం చేశారు. ఈ విజయం తమపై ఇంకా బాధ్యతను పెంచిందని.. మహాయుతి సర్కార్, కేంద్రం కలిసి పనిచేస్తాయన్నారు. బీజేపీ అగ్రనేతలు ఏ నిర్ణయం తీసుకున్నా .. ఆ పార్టీ నుంచి సీఎంను ఎంపిక చేసినా పూర్తిగా సమర్ధిస్తా అంటూ తెలిపారు.సీఎం పదవిపై మహాయుతి కూటమిలో ఎలంటి అభిప్రాయభేదాలు లేవని స్పష్టం చేశారు ఫడ్నవీస్.. మోదీ,అమిత్‌షా తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని షిండే చెప్పడాన్ని ఆయన స్వాగతించారు. మూడు పార్టీలు చర్చించుకొని తుదినిర్ణయం తీసుకుంటాయని చెప్పారు.ఎన్నికలకు ముందే షిండేనే సీఎం అని మహాయుతి కూటమి ప్రచారం చేసిందని, ఇప్పుడు ఇలా జరగడంపై శివసేన కార్యకర్తలు డీలా పడిపోతున్నారు. బీజేపీ 132 మంది ఎమ్మెల్యేల బలం ముందు షిండే సరెండర్ కావల్సిన పరిస్థితులు వచ్చినట్టు చెబుతున్నారు. బీజేపీ హైకమాండ్ పిలుపుతో ఫడ్నవీస్ ఢిల్లీకి చేరుకున్నారు. ఏక్‌నాథ్‌షిండే , అజిత్‌పవార్ కూడా ఢిల్లీకి చేరుకుంటున్నారు. ముగ్గురితో చర్చించిన తరువాత సీఎం పేరును బీజేపీ హైకమాండ్ ప్రకటించబోతోంది.

వేగుచుక్క

# సరోగసి ద్వారా పిల్లలను ఇస్తానని...

### భవనం నుంచి దూకిన మహిళ



హైదరాబాద్:హైదరాబాద్‌లో అత్యంత లగ్జరీ ఆపార్టుమెంట్ కాంప్లెక్స్‌లో ఒకటి అయిన మైహోంభూజాలో ఓ మహిళ తొమ్మిదో అంతస్తు నుంచి పడి చనిపోయింది. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి పంపించి విచారణ ప్రారంభించారు. ఆమె ఆత్మహత్య చేసుకున్నారా.. లేకపోతే ఎవరైనా తోసేశారా..లేకపోతే పారిపోవడానికి ప్రయత్నించి కిందపడి చనిపోయారా అన్నది పోలీసులకు సస్పెన్స్ గా మారింది. అంతకు మించి ఆమె ఆ ఇంట్లోకి సరోగసి ద్వారా బిడ్డను కనిపెట్టడానికి వచ్చినట్లుగా గుర్తించారు. మైహోమ్ భూజాలో తొమ్మిదో అంతస్తు నుంచి కిందపడిన మహిళ ఎవరు అన్నదానిపై పోలీసులు ఆరా తీశారు. ఏ ఫ్లాట్ నుంచి పడిందో ఆ ఫ్లాట్‌లో ఉండే కుటుంబసభ్యురాలు కాదు. ఆ ఫ్లాట్‌లో ఉండేవారికి పిల్లలు లేరు. వారికి సరోగసి ద్వారా పిల్లలను పుట్టించి ఇచ్చేందుకు ఒప్పందం చేసుకుని ఆమె ఆ ఇంటికి వచ్చినట్లుగా పోలీసులు గుర్తించారు.రూ. పది లక్షలకు డీల్ మాట్లాడుకుని భార్య, భర్త ఇద్దరూ వచ్చి ఆ ఇంట్లో ఉంటున్నారు. డాక్టర్ ట్రీట్‌మెంట్ ప్రక్రియ నడుస్తోంది. ఇంకా ఐవీఎఫ్ ప్రక్రియ చేయలేదని తెలుస్తోంది. మహిళ చనిపోయిన భవనం తొమ్మిదో అందస్తులో .. రెయిలింగ్‌కు చీరలు కట్టి ఉన్నాయి. ఆ చీరల ద్వారా ఆమె కిందకు దిగేందుకు ప్రయత్నించారని పట్టు తప్పి కింద పడిపోవడం వల్ల చనిపోయారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆమె ఎందుకు పారిపోవాలనుకున్నారన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఆమె భర్త కూడా ఆ ఇంట్లోనే ఉంటున్నారు. సరోగసి ప్రాసెస్ కోసమే వచ్చామని అయితే ఇంటి యజమానికి అసభ్యంగా ప్రవర్తిస్తూండటంతో తన భార్య పారిపోవాలనుకుందని కానీ.. పట్టు తప్పి పడి చనిపోయిందని ఆమె భార్య పోలీసులకు చెప్పినట్లుగా తెలుస్తోంది. భారత్‌లో సరోగసిపై ఎన్నో ఆంక్షలు ఉన్నాయి. అయితే కొన్ని ఆస్పత్రులు మాత్రం మహిళలతో సీక్రెట్ గా ఒప్పందాలు చేస్తున్నాయి. ఇలా పిల్లలు పుట్టే అవకాశం లేని దంపతులకు సరోగసికి ఒప్పందం చేయించారని కానీ ఆ మహిళ పారిపోవడానికి ప్రయత్నించి ప్రాణాలు పోగొట్టుకుందని భావిస్తున్నారు. ఇప్పుడు ఆ మహిళతో ఒప్పందం చేసుకున్న జంటపై కేసులు పెడతారో లేదో స్పష్టత లేదు. అత్యంత లగ్జరీ అపార్టుమెంట్‌లో అందరూ పలుకుబడి ఉన్నవారే ఉంటారు కాబట్టి.. కేసు క్లోజ్ అవుతుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి.

# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోటీలు.

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 28:**

గ్రామీణ క్రీడాకారులలో ఉన్న ప్రతిభను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ, జిల్లా స్థాయిలో చీఫ్ మినిస్టర్ కప్ -2024 నిర్వహించేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సి.ఎం.కప్ నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్రీడాకారులను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు, 2028 లో జరగనున్న ఒలింపిక్ క్రీడలలో మరిన్ని పతకాలు సాధించేందుకు వారిని గుర్తించి ప్రోత్సహించడానికి పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీ నేతృత్వంలో చైర్మన్‌గా కలెక్టర్, వైస్ చైర్మన్‌గా ఎస్పీ, కో చైర్మన్‌గా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈవోతో పాటు డీఈవో, డీపీవో, జీఎం పరిశ్రమలు, జిల్లా యువజన, క్రీడల సంక్షేమ అధికారి, ఒలింపిక్ సంఘం, పాఠశాల క్రీడల ఫెడరేషన్, ఇతర క్రీడా సంఘం అధ్యక్ష/కార్యదర్శులు సమావేశానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ స్థాయి డిసెంబరు 7 నుండి 8 వరకు గ్రామపంచాయతీ స్థాయి ఆటలు, డిసెంబర్ 10 నుండి 12 వరకు మండల, మునిసిపల్ స్థాయి, 2024 డిసెంబర్ 16 నుండి 21 వరకు జిల్లా స్థాయి క్రీడలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర స్థాయికి కామారెడ్డి జిల్లాకు ప్రాతినిధ్యం వహించే ఉత్తమ జట్టును ఎంపిక చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ఎంపికలు 27 డిసెంబర్ 2024 నుండి 2 జనవరి 2025 వరకు జరుగుతాయనీ తెలిపారు.

జిల్లాలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్స్ విభాగాలలో బాలురు, బాలికలకు క్రీడలు నిర్వహించుటకు సమావేశంలో చర్చించారు.


ఈ సమావేశంలో ఎస్పీ సింధు శర్మ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి జగన్నాథ్, డిఇఓ రాజు, వివిధ శాఖల అధికారులు, వివిధ ఫెడరేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఈవ్ టిజర్ల బెడద

### ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులు

### పట్టించుకోని పోలీసులు

### ఏదైనా అవాంచనీయ సంఘటనలు జరిగితే ఎవరిది బాధ్యత



మంథని:నియోజకర్గ కేంద్రమైన మంథనిలో ఈవ్ టీజింగ్ కు పాల్పడుతున్న యువత ఆగడాలు రోజూ రోజుకీ శ్రుతి మించుతున్నాయ్. మంథని పట్టణానికి నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. పట్టణంలో సుమారు పదికి పైగా పాఠశాలలు, రెండు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, రెండు డిగ్రీ కళాశాలలో ఉన్నాయి. వీరిలో సగానికి పైగా అమ్మాయిలు విద్యనభ్యసిస్తున్నారు. స్థానిక బస్టాండులో మొదలైన ఈ ఆకతాయిల వేధింపులు విద్య సంస్థల వద్దకు వెళ్ళే దాకా కొనసాగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. పట్టణంలోనీ పలు వీధుల్లో సైతం వేధింపులు కొనసాగుతుండటంతో ఒంటరిగా వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఉదయం విద్యాసంస్థలు మొదలయ్యే సమయంలో ద్విచ్రవాహనంపై ముగ్గురు చొప్పున ఆకతాయిలు తిరుగుతూ ఈలలు, కేరింతలతో విద్యార్థినులను కామెంట్లు చేస్తున్నారు. శబ్దాలు వచ్చేలాగా వాహనాలతో వచ్చిన సైలెన్సర్లను మార్చడం రయ్‌రయ్ మంటూ వెళ్తూ జనసంచారం ఉండే ప్రాంతాలల్లో ఫట్‌ఫట్ ధాంధాం మంటూ దడ పుట్టించేలా పెద్దపెద్ద శబ్దాలు చేస్తూ విద్యార్థినిలను, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మళ్ళీ అదే బ్యాచ్ సాయంకాలం నాలుగు, ఐదు గంటల మధ్య అదే విధంగా ప్రవర్తిస్తున్న తీరు పట్ల విద్యార్థినులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అలాంటి వారి వివరాలూ తెలపాలని పాఠశాలలు, కళాశాలల్లో అవగహన కార్యక్రమాలు చెప్పట్టే పోలీసులు ఒక్క ఆకతాయినీ పట్టుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. తమకు అవగహన కల్పిస్తే ఏం లాభం లేదని, తమ వెంట పడి వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు. గతంలో కొన్ని సార్లు పోలీసులు విద్యా సంస్థల వద్ద నిఘా పెట్టినప్పటికీ అదీ కంటి తుడుపు చర్యలుగా మిగిలాయి. పోలీసులు యూనిఫాం లో కనపడగానే ఆకతాయిలు తమ రూట్ లను మార్పు చేసుకుని అదనుగా ఉన్న సమయంలో మళ్లీ అదే విధంగా రెచ్చిపోతున్నారు. రేపు ఏదైనా జరగరాని సంఘటన చోటు చేసుకుంటే ఎలా అనే ఆందోళన తల్లిదండ్రుల్లో నెలకొంది. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగక ముందే పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినులు కోరుతున్నారు.

# స్కిల్ సెన్సస్ నిరుద్యోగులకు ఉపయోగకరంగా ఉండాలి!

అమరావతి:స్కిల్ సెన్సస్ అంతిమంగా నిరుద్యోగ యువతకు ఉపయోగకరంగా ఉండాలని, యువతకు ఉద్యోగాల కల్పనే సెన్సస్ అంతిమ లక్ష్యమని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. స్కిల్ సెన్సస్, స్కిల్ డెవలప్ మెంట్ శాఖపై ఉండవల్లి నివాసంలో మంత్రి లోకేష్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఎసెస్ మెంట్ చేయకుండా కేవలం సెన్సస్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, ప్రి ఎసెస్ మెంట్ కూడా వేగంగా పూర్తిచేయాలని అన్నారు. సెన్సస్ తోపాటే యువత, విద్యార్థుల అర్హతలకు సంబంధించిన సర్టిఫికెట్లను కూడా ఇంటిగ్రేట్ చేయాలని, దీనివల్ల వారికి ఉద్యోగావకాశాలు మెరుగవుతాయని తెలిపారు. బేసిక్ ఎసెస్ మెంట్ చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ అంగీకరించినట్లు అధికారులు చెప్పారు. ఎన్యుమరేషన్ సమయంలో ఇళ్లవద్ద అందుబాటులో లేనివారు యాప్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు వారు తెలిపారు.

# ప్రాణం ఉన్నంతవరకు కాంప్రమైజ్ కాను.

## - జుక్కల్ మాజీ ఎంఎల్ఏ హనుమంత్ షిండే.

**వేగుచుక్క న్యూస్, మద్నూర్, నవంబర్ 28:**



ప్రాణం ఉన్నంతవరకు కాంప్రమైజ్ కాను అని, ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావుతో కాంప్రమైజ్ అయ్యానంటూ సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు అలా జరగబోదని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే అన్నారు. బిచ్కుందలోని ఆయన నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్‌కు చెందిన సొంత కార్యకర్తలే ఇటీవల గాంధీభవన్‌కు వెళ్లి ఎమ్మెల్యేపై అవినీతి ఆరోపణలు చేశారన్నారు. 15ఏళ్ల పాటు తాను ఎమ్మెల్యేగా ఉన్నానని.. ఎవరినైనా నయా పైసా అడిగినట్లు వినిపించిందా అని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్లో ఉన్న దానికంటే ఒక్క రూపాయి ఎక్కువ నా వద్ద ఉంటే మీకే రాసి %జూ%ఇచ్చేస్తానని సవాల్ విసిరారు. జనవరి 8న కోర్టులో పిటిషన్ వేశానని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు రికార్డులో బీసీ అని ఉందని, ఎస్సీ కాదని.. సంవత్సరంలోపు సుప్రీంకోర్టు తీర్పు వెలువడాల్సి ఉందన్నారు. న్యాయంపై నాకు విశ్వాసం, నమ్మకం ఉందని పేర్కొన్నారు. అంతేకానీ కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ బిచ్కుంద మండలాధ్యక్షుడు వెంకటరావు దేశాయ్ సొసైటీ ఛైర్మన్ బాలు, నాయకులు హన్మాండ్లు, మహేశ్, లక్ష్మణ్ పాల్గొన్నారు

# ఇథనాల్ కంపేనీతో సంబంధం లేదు



**హైదరాబాద్:**మా జీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. ఇథనాల్ ఫ్యాక్టరీ అంశంలో నా కుమారుడికి సంబంధం ఉందని పీసీసీ అధ్యక్షుడు, మంత్రి సీతక్క ఆరోపణలు చేశారు. ఇథనాల్ కంపెనీతో మా కుటుంబానికి సంబంధం లేదు. ఇథనాల్ కంపెనీ వద్దు అని అక్కడి గ్రామస్తులు ధర్నాలు చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి. రాజమండ్రి దగ్గర ఒక డిస్టిలరీస్ కంపెనీలో 8 మంది డైరెక్టర్లలో ఒకరిగా నా కుమారుడు ఉన్నాడని అన్నారు.2016లోనే డిస్టిలరీస్ కంపెనీ డైరెక్టర్ గా నా కుమారుడు రాజీనామా చేశారు. ఆ పేపర్లను పట్టుకుని మాపై అసత్య ప్రచారం చేస్తున్నారు. నా కుటుంబానికి చెందిన కంపెనీ అని నిరూపిస్తే మీకే ఆ కంపెనీని రాసిస్తా. బిఆర్ఎస్ పార్టీపై బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దిలావర్ పూర్ గ్రామ ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలి. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజం. ఇథనాల్ కంపెనీ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. ఇథనాల్ కంపెనీ పర్మిషన్లు కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. లగచర్లలో కేటీఆర్ కుట్ర చేశారని ప్రభుత్వం ఆరోపణలు చేసింది. రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం అయింది. రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో వున్నారని అన్నారు.

## 3 రోజులైనా అదుపులోకిరాని

# మంటలు

హైదరాబాద్:జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని దూలపల్లి రోడ్డులో ఉన్న ఎస్ ఎస్ వి ఫ్యాబ్ ఇండస్ట్రీలో గత మూడు రోజులగా మంటలు అదుపులోకి రాలేదు. ఏకంగా 150కి పైగా ఫైర్ ఇంజన్లతో నీళ్లు చల్లి మంటలు ఆర్పేందుకు ఫైర్ సిబ్బంది విశ్వప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. మంటలు ఆగినట్లే ఆగి కాసేపట్లో ఉవ్వెత్తున ఎగసిపడుతున్నాయి. పొగలు భారీగా చుట్టుముట్టి స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఏకంగా మూడురోజుల పాటు ఫైర్ సిబ్బందికి చుక్కలు చూపించిన భారీ అగ్నిప్రమాదం ఇదే. అదృష్టవశాత్తు ప్రాణనష్టం లేదు కానీ మంటల తీవ్రత మాత్రం అంతకన్నా రెట్టింపు స్థాయిలోనే ఉంది.నష్టం కూడా ఊహించనిలో జరిగింది. జీడిమెట్ల ఫ్యాక్టరీ అంటే మహా అయితే కోటి ,రెండు కోట్లు నష్టం వచ్చింది అనుకుంటారు. కానీ ఎస్ ఎస్ వి ఫ్యాబ్ లో జరిగిన అగ్రిప్రమాదంలో ఏకంగా నష్టం వందకోట్లకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఇంతలా మూడురోజుల పాటు ముప్పుతిప్పలు పెట్టి , ఇప్పటికీ అందుపులోకి మంటలు రాకపోవడానికి ప్రధాన కారణం పాలీప్రొఫైలిన్ అనే కెమికల్. ఈ పరిశ్రమలో భారీ స్థాయిలో ప్లాస్టిక్ సంచులు తయారు చేస్తుంటారు.ఆ ప్లాస్టిక్ సంచుల తయారీకి అవసరమైన ముడిసరుకు బస్తాలలో ప్యాక్ చేసి భారీ మొత్తంలో నిల్వ ఉంచారు.ఈ ముడిసరుకు లో కెమికలే పాలీ ప్రొఫైలిన్. ఈ కెమికల్ కారణంగానే ఏకంగా నాలుగు అంతస్తుల బిల్డింగ్ పేకమేడలా కూలిపోయింది. అంతేకాదు కూలిన శిధిలాలు, అప్పటికే నిల్వ ఉంచిన ప్లాక్టిక్ ముడిసరుకుపై పడి ,వాటిని పూర్తిగా కప్పేయడంతో మంటలు క్రింద నుండి పైకి ఎగసిపడుతున్నాయి.

పైన కనిపించే మంటలు అతికష్టంమీద ఆపుతున్నా, తిరిగి మళ్లీ లోపల నుండి మంటలు మొదలవ్వడం , పొగ పరిసరప్రాంతమంతా వ్యాపించడంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. జెసిబిల సాహాయంతో కూలిన శిధిలాలు తొలగించి, క్రింద నిల్వ ఉన్న ప్లాస్టిక్ ముడిసరుకును బయటకు తీస్తూ ,వాటిపై నిరంతరంగా నీళ్లు చిమ్ముతూ అతి కష్టంమీద మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఇంతలా ఫైర్ సిబ్బంది శ్రమిస్తున్నా కెమికల్ ప్రబావంతో మంటలు వెనక్కు తగ్గడంలేదు. ఆక్సిజన్ తగిలిన వెంటనే కెమికల్ మరింతగా మంటలకు ఎగిసిపడుతున్నాయి. అతి కష్టంమీద మంటలను కాస్త అదుపులోకి తెచ్చినా పూర్తిగా కంట్రోల్ చేయాలంటే మరోఇరవైనాలుగు గంటలు పట్టేట్లుంది. ఇంతలా భారీ అగ్నిప్రమాదం జరగడంలో వాాం ఫ్యాబ్ ఇంస్ట్రీ యాజమాన్యం నిర్లక్ష్యంగా స్పష్టంగా కనిపిస్తోంది.కనీసం ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు ఏ మాత్రం పాటించలేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫైర్ సేఫ్టీ లైన్ ఒక్కటే ఉండటం అదికూడా సరిగా పనిచేయకపోవడంతో మంటలు మరింతగా వ్యాపించడానికి మరో కారణంగా చెప్పవచ్చు. ఫైర్ ప్రివెంట్ సిలిండర్స్ కూడా మూలన పడేసి ఉన్నాయి. ఫైర్ సేఫ్టీ టూల్స్ సైతం పనిచేకపోవడం చూస్తుంటే యాజమాన్యం తీరుపై , తనఖీ చేయాల్సిన అధికారులపై పలు అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.

# సంగారెడ్డిలో దారుణం..

### పంచాయితీకి పిలిచిన పెద్దలు..

### తల్లి, కోడుకు ఆత్మహత్య

మెదక్:ఒకదాని తర్వాత మరో వాహనాన్ని అపహరించే ప్రయత్నం చేసిన ఓ యువకుడు.. విషయం బయటపడడంతో బుక్కైపోయాడు. ఊరి పెద్ద మనుషులు విషయంపై చర్చించేందుకు పంచాయితీకి పిలవగా.. భయంతో నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సమయంలో అతని పక్కనే ఉన్న తల్లి సైతం నదిలో దూకింది. దీంతో.. తల్లీకొడుకు ఇద్దరూ మరణించారు. ఈ ఘటన.. సంగారెడ్డి జిల్లాలోని ఆందోలు మండలం చింతకుంట శివారులో జరగగా.. బాధ్యులపై పోలీసులు కేసులు నమోదు చేశారు.ఆందోలుకు చెందిన వడ్ల శ్యామ్ అనే 18 ఏళ్ల యువకుడు.. జోగిపేటలో క్లాత్ షోరూమ్ లో పనిచేస్తున్నాడు. కాగా.. అతడి ఊరిలో ఆదివారం రాత్రి ఓ వేడుక జరగగా.. దానికి వేరే ఊరు నుంచి బంధువులు వచ్చారు. వారు వచ్చిన వాహనాన్ని అదే గ్రామంలో రోడ్డు పక్కల నిలిపి ఉంచారు. ఈ విషయాన్ని గమనించిన శ్యామ్.. ఆ రోజు రాత్రి అపహరించి కౌడిపల్లి మండలం భుజిరంపేట వైపు తీసుకువెళ్లాడు. టాటాఎస్- ఆటో తీసుకు వెళుతున్నప్పుడు ఎవరూ గమనించకపోవడంతో చాలా దూరం వెళ్లాడు. కానీ.. దారి మధ్యలో ఆ వాహనం రోడ్డు పక్కన గుంతలో ఇరుక్కుపోయింది. దాంతో.. ఏం చేయాలో తెలియని శ్యామ్ తిరిగి అదే గ్రామానికి వచ్చి.. మరో ట్రాక్టర్ ను దొంగతనంగా తీసుకుని వెళ్లాడు.రెండు దొంగతనాలు ఎవరికీ అనుమానం రాకుండా చేసినా? శ్యామ్ అనుకున్నట్లు దొంగతనం సాఫీగా సాగలేదు. టాటాఎస్ ? ఆటోను బయటకు లాగుతున్న క్రమంలో ట్రాక్టర్ సైతం గుంతలో కూరుకుపోయింది. రెండు వాహనాలు ఇరుక్కుపోయినప్పుడైనా అక్కడి నుంచి వెళ్లాల్సిన యువకుడు.. మరో వాహనం కోసం మళ్లీ గ్రామానికి వెళ్లాడు. ఈ సారి మరో ట్రాక్టర్ ను దొంగతనం చేసేందుకు ప్రయత్నించగా.. అలికిడికి చుట్టుపక్కల జనం నిద్ర లేచారు. దాంతో.. దగ్గర్లోని బైక్ ను అపహరించుకుని పారిపోయాడు. తెల్లవారే వరుస దొంగతనాల గురించి గ్రామంలో చర్చించుకోవడంతో.. గ్రామ పెద్దలంతా కలిసి దుంపలకుంట గ్రామ చౌరస్తాలోని సీసీ ఫుటేజీని పరిశీలించారు. అందులో శ్యామ్ ను గుర్తించారు. పక్క గ్రామమే కావడంతో.. యువకుడిని గుర్తుపట్టిన గ్రామస్థులు.. చింతకుంట గ్రామానికి చెందిన పెద్ద మనుషులకు విషయాన్ని చేరవేశారు.శ్యామ్ దొంగతనాలు చేసినట్లు సీసీ టీవీల్లో రికార్డ్ అయ్యిందని.. పంచాయితీకి రావాలని పిలిపించారు. దాంతో.. మంగళవారం సాయంత్రం తల్లి బాలమణితో కలిసి పక్క గ్రామానికి బయలుదేరిన శ్యామ్.. దొంగతనం విషయం బయటపడడంతో తీవ్రంగా బయపడిపోయాడు. దాంతో.. తన గ్రామ శివారుకు రాగానే.. మంజీరా నదిపై ఉన్న వంతెనపై బైక్ అపి.. నదిలోకి దూకేశాడు. తన కళ్ల ముందే కొడుకు నీటిలో దూకడంతో.. తల్లి బాలామణి కూడా నదిలోకి దూకేసింది. అక్కడే చేపలు పడుతున్న వాళ్లంతా ఈ ఘటనను చూశారు. వాళ్లే.. పోలీసులకు సమాచారం అందించారు.అయితే.. ఘటన జరిగిన ప్రాంతం తమ పరిధిలోకి రాదంటూ.. జోగిపేట, కౌడిపల్లి పోలీసులు ఒకరికొకరు సంబంధం లేదని వెళ్లిపోయారు.విషయం ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో.. జోగిపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దొంగతనం జరిగితే పోలీసు కేసు పెట్టకుండా గ్రామంలోనే పంచాయితీకి పిలిచిన పెద్ద మనుషులతో పాటు తమ కుమారుడు, భార్య మృతికి

కారణమంటూ మృతురాలి భర్త ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. ఇందులో చింతకుంటకు చెందిన చాంద్ పాషా, మొఘలు, అస్లాం, శ్రీను, శ్రీశైలం, ఆంజనేయులుతో పాటు మరొకరు.. తన కుమారిడిపై ఆటో చోరి ఆరోపణలు చేశారని, జరిమానాగా రూ.5 లక్షలు చెల్లించాలని ఒత్తిడి తెచ్చారని పోలీసులకు ఫిర్యాదు చేశారు.